స్టార్టప్ కంపెనీల్లో కొత్త కొలువులు

- రిఫరల్ బేస్డ్ హైరింగ్
- మెడికల్ ఇనొవేషన్స్, ఫార్మాల్లో డిమాండ్
- స్టార్టప్‌లకు ఎమర్జెన్సీ ఫండింగ్
- కరోనా కూడా అవకాశంగా మారింది

వెలుగు, హైదరాబాద్:

భవిష్యత్ మీద నమ్మకంతో కొత్త ఉద్యోగుల నియామకంలో వెనుకంజ వేయడం లేదు స్టార్టప్‌లు. హైదరాబాద్‌తో పాటు దేశవ్యాప్తంగా ఇదే ట్రెండ్ కనిపిస్తోంది. కరోనా వైరస్ నుంచి త్వరలోనే బయటపడేందుకు స్టార్టప్‌లు ప్రయత్నిస్తున్నాయి. కొత్త ఉద్యోగుల నియామకాలు చేపడుతూ.. మళ్లీ బిజినెస్‌లకు ఊతమిస్తున్నాయి. మెడికల్ ఇనొవేషన్స్, ఫార్మా, అగ్రిటెక్, ఎడ్యూటెక్, గేమింగ్ వంటి స్టార్టప్‌లలో రిక్రూట్‌మెంట్ పుంజుకుంటోంది. ఈ కరోనా క్రైసిస్‌లో కూడా స్టార్టప్‌లు హెల్త్రీ గ్రోత్ కోసం చూస్తున్నట్టు స్టార్టప్ ఇండస్ట్రీల ప్రతినిధులు చెప్పారు. దీనికి తోడు ప్రభుత్వాలు, ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్, రీసెర్చ్ సంస్థలు, వివిధ ఫౌండేషన్స్ ఇండియాలో స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయడానికి పూనుకున్నాయి. దీని కోసం పెద్ద మొత్తంలో స్టార్టప్ ఎకోసిస్టమ్ ఫండింగ్‌ను ఏర్పాటు చేస్తున్నాయి. స్టార్టప్‌ల కోసం ప్రత్యేకంగా ఫండింగ్ ఏర్పాటు చేసి, కొత్త ఐడియాలతో వచ్చే వారిని ఎంట్రప్రెన్యూర్లుగా ఎదిగేందుకు సహకరిస్తున్నాయి. ఐసీఎంఆర్, మేకిన్ ఇండియా, తెలంగాణ ఇనొవేషన్(తెలంగాణ గవర్నమెంట్), ఇస్రో, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ(ఐఐసీటీ), బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, అమెరికన్ ఇండియా ఫౌండేషన్, ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ, అటల్ ఫౌండేషన్, నాస్కామ్, ఐఐటీ అహ్మదాబాద్, ఐఐటీ బెంగళూరు, ఐఐటీ హైదరాబాద్ వంటివి ఈ సమయంలో స్టార్టప్‌ల కోసం ఎమర్జెన్సీ ఫండింగ్‌ను విడుదల చేస్తున్నాయి. కొత్త స్టార్టప్‌లకు ఫండింగ్ ఇస్తున్నాయి. కొత్త ఫార్ములాతో వస్తే.. వారు స్టార్టప్ ఎకోసిస్టమ్‌లో ఎదిగేందుకు సహకరిస్తున్నాయి.

నాస్కామ్ 10,000 స్టార్టప్‌లకు ఫండింగ్ సౌకర్యం కల్పిస్తోంది. ఫండింగ్ ఏర్పాటు చేస్తూ ఇండియన్ ఎంట్రప్రెన్యూర్ కల్చర్‌ను తీసుకొస్తోంది. ఈ ఫండింగ్‌తో రిక్రూట్‌మెంట్లు బాగా పెరుగుతున్నట్టు స్టార్టప్ రంగ ప్రతినిధులు చెబుతున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బేస్డ్ మెడికల్‌కు, ఫార్మా, అగ్రిటెక్ స్టార్టప్‌లకు మంచి డిమాండ్ ఉన్నట్టు చెప్పారు. శాటిలైట్ డేటా సాయంతో మనం ఏదైనా ఇన్‌ఫర్మేషన్ తీసుకుని, వ్యవసాయం సహా వివిధ రంగాలకి ఎలా ఉపయోగపడొచ్చో చూస్తున్నారు. ఇండియా వెలుపల నుంచి 500 స్టార్టప్‌లు, టెక్‌స్టార్ట్, ఐ వెంచర్స్, వై కాంబినేటర్ వంటి వాటి నుంచి కూడా మన ఇండియన్ స్టార్టప్‌లకు మంచి సహకారం అందుతోంది. దేశవ్యాప్తంగా 140 స్టార్టప్‌లు చాలా బాగా నడుస్తున్నట్టు ఎనలిస్టులు చెబుతున్నారు.

ఫండ్ రైజింగ్.. వెంటనే హైరింగ్ ప్రకటనలు..

కరోనా వైరస్ కూడా కొన్ని స్టార్టప్‌లకు మంచి అవకాశంగా మారింది. ఆన్‌లైన్ అపారెల్ స్టోర్ లాంటి స్టార్టప్‌లు.. కరోనా కాలంలో ఫుల్ డిమాండ్ ఉన్న మాస్క్‌లు అమ్మకం చేపట్టాయి. అలాగే కరోనాతో పెరిగిన ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ మార్కెట్‌తో.. ఎడ్‌టెక్‌లో ఉన్న స్టార్టప్‌లు టీచర్ల హైరింగ్ ఫుల్‌గా చేపట్టాయి. ఏఐతో నడిచే స్టార్టప్‌ల్లోనే రిక్రూట్‌మెంట్ పెరిగింది. ప్రజలందరూ పూర్తిగా ఆన్‌లైన్‌లోకి మారడంతో, ఈ గ్రోసరీ, ఈకామర్స్ వంటి వాటికి, లాజిస్టిక్స్ రంగంలోని స్టార్టప్‌లకు మంచి అవకాశంగా మారింది. సాఫ్ట్‌బ్యాంక్ బ్యాక్డ్ లాజిస్టిక్స్ స్టార్టప్ డెల్హివరి కూడా కొత్త ఫండింగ్ పొంది, హైరింగ్ చేపడుతోంది. డ్రీమ్11, ఐసర్‌టిక్ లాంటి యునికార్న్‌లు కూడా తమ టీమ్ సైజును పెంచుకోవాలని చూస్తున్నాయి. కరోనా వల్ల ఓ వైపు వ్యాపారాలు చతికిల పడ్డ మళ్లీ వాటిని కోలుకునేలా చేయాలని ఈ స్టార్టప్‌లు చూస్తున్నాయి. ఇండియన్ ఫిన్‌టెక్ స్టార్టప్ ఖాతాబుక్ ఇటీవలే గ్లోబల్ ఈక్విటీ సంస్థల నుంచి 60 మిలియన్ డాలర్లను సమీకరించింది. ఈ బిజినెస్ యాప్, బిజినెస్ ఓనర్లు తమ అకౌంట్లను, డిజిటల్‌గా చెక్ చేసుకునేందుకు సహకరిస్తోంది. ఫండ్ రైజ్ చేయగానే ఈ కంపెనీ ఫౌండర్ రవీష్ నరేష్ కొత్త నియామకాలను ప్రకటించారు. తమ టెక్ టీమ్‌ను బలోపేతం చేసుకుంటామని ఈ కంపెనీ ఫౌండర్ చెప్పారు. క్యాష్‌బ్యాక్, డిస్కౌంట్ కూపన్ల సైట్ క్యాష్‌కరో కూడా ఈకామర్స్ వేవ్‌ను అందిపుచ్చుకుంటోంది. ఈ స్టార్టప్ కూడా గూర్గావ్, చెన్నై ఆఫీసుల్లో హైరింగ్ చేపట్టనున్నట్టు తెలిపింది. హైదరాబాద్‌లోని స్టార్టప్‌లు కూడా రిఫరల్ బేస్డ్‌తో కొత్త ఉద్యోగ నియామకాలను చేపడుతున్నాయి. జీతం ఇచ్చి ఉద్యోగులను నియమించుకోలేని స్టార్టప్‌లు విద్యార్థులకు ఇంటర్నషిప్‌లు ఆఫర్ చేస్తున్నాయి. కరోనా స్టూడెంట్లకు మంచి అవకాశాలను కల్పిస్తోందని, కొత్త టెక్ స్కిల్స్‌ను, కంపెనీల పనితీరును అర్థం చేసుకోవడానికి ఇది ఒక మార్గంగా నిలిచింది.

ప్రస్తుతం స్టార్టప్‌ల్లో కొత్త కొత్త స్కిల్స్ ఉన్న వారికి డిమాండ్ ఉంటోంది. స్టార్టప్‌లు ఉద్యోగులను చాలా జాగ్రత్తగా నియమించుకుంటున్నాయి. 5 మందిని తీసుకునే దగ్గర ముగ్గురిని తీసుకుంటున్నారు. ఈ క్రైసిస్‌లో కూడా ఉద్యోగాల హైరింగ్ బాగానే ఉంది. మెడికల్ ఇనోవేషన్స్, హెల్త్‌కేర్, ఫార్మా, బయోటెక్‌లకు ఫండింగ్ వస్తోంది. వాటిల్లో రిక్రూట్‌మెంట్ బాగానే జరుగుతోంది. మిగిలిన కంపెనీల్లో కూడా హైరింగ్ పూర్తి స్థాయికి రావడానికి మూడు నుంచి ఐదు నెలలు పడుతుంది. కంపెనీలు చాలా వరకు రిఫరల్ హైరింగ్ చేస్తున్నాయి. కొత్త మార్కెట్ అందిపుచ్చుకుని, కొత్త వాళ్లను హైర్ చేసుకుంటున్నాయి.

- దీప్తి రావుల, సీఈవో, వీ హబ్

ప్రస్తుతం స్టార్టప్‌లు ఎదగడం కోసం ఎమర్జెన్సీ ఫండింగ్ రిలీజ్ అవుతోంది. ఈ ఫండింగ్‌తో కంపెనీలు కొత్త రిక్రూట్‌మెంట్లు చేపడుతున్నాయి. ఇండియన్ ఎంట్రప్రెన్యూర్షిప్ కల్చర్‌ను పెంచేందుకు ప్రభుత్వాలు, సంస్థలు, ఫౌండేషన్స్, పెద్ద పెద్ద ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రయత్నిస్తున్నాయి. ఫండింగ్ ఇచ్చి, వాటిని ఒక దారిలోకి తేవాలనుకుంటున్నాయి. కొత్త ఐడియాలతో వచ్చే వారిని ప్రోత్సహిస్తున్నాయి. ఫార్మా, అగ్రిటెక్, ఏఐ బేస్డ్ మెడికల్ వంటి స్టార్టప్‌లకు మంచి డిమాండ్ ఉంది. రూరల్స్‌కు హెల్ప్ చేయడం కోసం చూస్తున్నాయి. టెక్నాలజీతో ప్రజలకు ఎలా సాయం చేయాలని ప్రభుత్వాలు చూస్తున్నాయి.

- భానుప్రకాశ్‌రెడ్డి సీఈఓ, జీన్‌ఫీల్డ్ కన్సల్టింగ్

కొటక్ షేర్.. మెగా సేల్

ముంబై: కొటక్ మహింద్రా బ్యాంక్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు రూ.15,098 కోట్ల విలువైన షేర్లను అమ్మడానికి సిద్ధమవుతోంది. ఈ మెగా సేల్ ద్వారా రెగ్యులేటరీ నిబంధనలకు అనుగుణంగా ప్రమోటర్ షేర్‌హోల్డింగ్ తగ్గడంతో పాటు బ్యాంక్ క్యాపిటల్ మెరుగుపడుతుంది. కొటక్ మహింద్రా బ్యాంక్ తొలి దఫా కింద ఈ వారంలో రూ.7,500 కోట్ల ఇన్‌స్టిట్యూషనల్ షేరు సేల్‌ను లాంచ్ చేస్తున్నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆ తర్వాత ప్రమోటర్ ఉదయ్ కొటక్ 5.7 కోట్ల షేర్లను పబ్లిక్ ఇన్వెస్టర్లకు అమ్మనున్నట్లు తెలుస్తోంది. వీటి విలువ రూ.6,600 కోట్లు. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ ఈ వారం ప్రారంభంలో మొదలవుతుంది.

మొదలైన జూమ్ కార్ ఆపరేషన్స్

న్యూఢిల్లీ: సెల్ఫ్ డ్రైవ్ కార్లు అద్దెకు ఇచ్చే జూమ్ కార్ 35 నగరాల్లో తన కార్యకలాపాలను మొదలుపెట్టినట్టు మంగళవారం ప్రకటించింది. కారులో సౌకర్యవంతంగా, చౌకగా ప్రయాణించేందుకు 'జూమ్ టు ఆత్మనిర్భర్ భారత్' సేల్ కూడా మొదలుపెట్టింది. దీనిద్వారా కస్టమర్లు డిస్కౌంట్లు, క్యాష్‌బ్యాక్‌లు పొందవచ్చు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, గువాహటి వంటి నగరాల్లో పూర్తిస్థాయి వ్యాపారాన్ని తిరిగి ప్రారంభించామని జూమ్‌కార్ సీఈఓ గ్రెగ్ మోరన్ ప్రకటించారు. కస్టమర్ వాడిన తరువాత పూర్తిగా శానిటైజ్ చేస్తున్నామని చెప్పారు.

కొనసాగుతున్న జాబ్‌కట్స్

600 మందిని తొలగిస్తున్న ఉబర్

న్యూఢిల్లీ: లాక్‌డౌన్ వల్ల వ్యాపారం తీవ్రంగా దెబ్బతినడంతో 600 మంది ఉద్యోగులను తొలగించాలని క్యాబ్ అగ్రిగ్రేటర్ ఉబర్ నిర్ణయించింది. దేశవ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల్లో 25 శాతం మందికి లే ఆఫ్ ప్రకటిస్తున్నట్టు వెల్లడించింది. ఉబర్ ప్రత్యర్థి కంపెనీ ఓలా కూడా 1,400 మందికి లే ఆఫ్ ఇచ్చింది. వీరంతా, ఫైనాన్షియల్ సర్వీసులు, ఫుడ్‌బిజినెస్‌లో పనిచేస్తున్నారు. డ్రైవర్, రైడర్ సపోర్ట్ వంటి విభాగాల్లోని ఉద్యోగులను తొలగిస్తున్నట్టు ఉబర్ పేర్కొంది. ప్రస్తుత పరిస్థితులలో బిజినెస్ తిరిగి ఎప్పుడు పుంజుకుంటుందో తెలియడం లేదని, అందుకే ఉద్యోగులను తొలగించాల్సి వచ్చిందని ఉబర్ ఇండియా, సౌత్ ఏషియా ప్రెసిడెంట్ ప్రదీప్ పరమేశ్వరన్ అన్నారు. తొలగించిన ఉద్యోగులకు పది వారాల జీతం చెల్లిస్తామని, మరో ఆరు నెలలపాటు మెడికల్ ఇన్సూరెన్స్ కవరేజీ కొనసాగిస్తామని వెల్లడించారు. ల్యాప్‌టాప్‌లు వారే ఉంచుకోవచ్చని, ఉబర్ ట్యాలెంట్ డైరెక్టరీలో చేరే అవకాశమూ ఉంటుందని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా 6,700 జాబ్‌కట్స్ ఉంటాయని గత నెలలోనే ఉబర్ ప్రకటించింది. ఇదిలా ఉంటే, జొమాటో తన నాలుగు వేల ఉద్యోగుల్లో 13 శాతం మందిని, స్విగ్గీ 1,100 మందిని, షేర్‌చాట్ 101 మందిని తొలగించాయి.

కార్ దేఖోలో 200 జాబ్స్ కట్

ఆన్‌లైన్ ఆటో క్లాసిఫైడ్స్ పోర్టల్ 'కార్‌దేఖో' 200 మంది ఉద్యోగులను ఇంటికి పంపింది. అన్ని విభాగాల్లోని ఉద్యోగుల జీతాల్లో కోత పెట్టింది. లాక్‌డౌన్ వల్ల వచ్చిన నష్టాల నుంచి బయటపడటానికి చాలాకాలం పడుతుందని, అందుకే ఉద్యోగులను తొలగించాల్సి వచ్చిందని కంపెనీ తెలిపింది. బాధిత ఉద్యోగులకు అన్ని విధాలా సాయం చేస్తామని పేర్కొంది. జైపూర్ కేంద్రంగా నడిచే ఈ కంపెనీలో మొత్తం ఐదు వేల మంది ఉద్యోగులు ఉండారు.

112% పెరిగిన కోరమాండల్ లాభం

వెలుగు, హైదరాబాద్: మార్చితో ముగిసిన క్వార్టర్(క్యూ4) లో ఎరువుల తయారీ కంపెనీ కోరమాండల్ ఇంటర్నేషనల్ కన్సాలిడేటెడ్ నెట్ ప్రాఫిట్ 112 శాతం పెరిగింది. ఈ క్వార్టర్‌లో కంపెనీకి రూ. 234 కోట్ల లాభం వచ్చింది. గత ఆర్థిక సంవత్సరం(2018-19) ఇదే క్వార్టర్‌లో ఈ లాభం రూ. 110 కోట్లుగా ఉంది. కంపెనీ కన్సాలిడేటెడ్ ఇన్‌కమ్ క్యూ4 లో తొమ్మిది శాతం పెరిగి రూ. 2,881 కోట్లకు చేరుకుంది. గత ఆర్థిక సంవత్సరం క్యూ4లో ఈ ఇన్‌కమ్ రూ. 2,647 కోట్లుగా ఉంది. మార్చితో ముగిసిన క్వార్టర్‌లో ఎబిట్డా 51 శాతం పెరిగి రూ. 391 కోట్లకు చేరుకుంది. ఇది 2018-19, క్యూ4 లో రూ. 259 కోట్లుగా ఉంది.

ఎస్‌బీఐ వర్కింగ్ అవర్స్‌లో

మార్పు లేదు

హైదరాబాద్, వెలుగు: స్టేట్‌బ్యాంక్ బిజినెస్ అవర్స్ మారాయంటూ ఒక న్యూస్‌పోర్టల్‌లో వచ్చిన వార్తలో నిజం లేదని, పనివేళల్లో ఎలాంటి మార్పులూ చేయలేదని ఎస్‌బీఐ వివరణ ఇచ్చింది. లాక్‌డౌన్ సమయంలోనూ అన్ని బ్రాంచ్‌లు ఇదివరకటి మాదిరిగానే పనిచేస్తాయని బ్యాంకు ఏజీఎం హనుమంతరావు చెప్పారు.

బీఎస్ఎన్ఎల్ నుంచి కొత్త ప్లాన్లు

హైదరాబాద్, వెలుగు: రూ.2,399, రూ.699 రేటుతో రెండు కొత్త రీచార్జ్ ప్లాన్లను బీఎస్ఎన్ఎల్ తీసుకొచ్చింది. రూ.2,399 ప్యాక్‌తో 600 రోజుల వ్యాలిడిటీ, అన్‌లిమిటెడ్ కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు వస్తాయి. రూ.699 ప్యాక్‌తో 180 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 0.5 జీబీ డేటా, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు మొదలైనవి పొందొచ్చు.

ఫ్లిప్‌కార్ట్‌లో కర్ణాటక మామిడిపళ్లు

బెంగళూరు: తమ రైతులు తాజా మామిడిపళ్లను ఆన్‌లైన్‌లో అమ్ముకోవడానికి కర్ణాటక స్టేట్ మ్యాంగో డిపార్ట్‌మెంట్ అండ్ మార్కెటింగ్ కార్పొరేషన్ ఫ్లిప్‌కార్ట్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఫలితంగా కస్టమర్లు.. బెంగళూరు అర్బన్, కోలార్, హవేరీ, హుబ్బల్లి-ధర్వాడ్, బెల్గావ్ జిల్లాల్లో పండే మామిడి ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో కొనుక్కోవచ్చు. అమ్మకందారులు, పెంపకందారులు, వ్యాపారులు తమ సైట్/యాప్ ద్వారా లావాదేవీలు చేసుకోవచ్చని ఫ్లిప్‌కార్ట్ తెలిపింది. పోస్టాఫీసుల ద్వారా పళ్లను డెలివరీ చేస్తారు.

VISAKA INDUSTRIES LIMITED

Regd. Office : Survey No.315, Yelumala Village, R.C.Puram Mandal, Sangareddy District - 502300 Telangana State.
Corp. Office : "Visaka Towers", 1-8-303/69/3, S.P. Road, Secunderabad - 500 003.
CIN: L52520TG1981PLC003072

AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED MARCH 31, 2020

(₹ in lakhs)

Sl No.	PARTICULARS	QUARTER ENDED			YEAR ENDED	
		31-03-2020	31-12-2019	31-03-2019	31-03-2020	31-03-2019
1	Total Income from Operations	22,937.34	24,287.08	30,154.14	1,05,700.50	1,14,844.74
2	Net Profit/(Loss) for the period (before Tax, Exceptional items)	755.10	851.97	2,137.31	5,711.66	10,034.50
3	Net Profit/(Loss) for the period before tax (after Exceptional items)	755.10	851.97	2,137.31	5,711.66	10,034.50
4	Net Profit/(Loss) for the period after tax (after Exceptional items)	685.71	614.92	1,404.38	4,929.50	6,740.71
5	Total Comprehensive Income for the period {Comprising Profit/(Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)}	803.38	520.34	1,346.54	4,763.46	6,724.11
6	Equity Share Capital	1,588.10	1,588.10	1,588.10	1,588.10	1,588.10
7	Earnings Per Share (of Rs. 10/- each) (for continuing and discontinued operations)					
	1. Basic	4.32	3.87	8.84	31.04	42.45
	2. Diluted	4.32	3.87	8.84	31.04	42.45

NOTES:
1. The above results have been reviewed by the Audit Committee and approved by the Board of Directors at its meeting held on **26th May, 2020.**
2. The above is an extract of the detailed format of Quarterly/Annual Financial Results filed with Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly/Annual Financial Results are available on the Websites of Stock Exchanges namely, www.nseindia.com and www.bseindia.com and on the Company's Website, www.visaka.co

On behalf of Board of Directors
for **VISAKA INDUSTRIES LIMITED**
SMT. **G. SAROJA VIVEKANAND**
Managing Director

Place : Secunderabad
Date : 26-05-2020

రైతులు, చిన్న కంపెనీల కోసం మాస్టర్‌కార్డ్‌తో

ఎయిర్‌టెల్ పేమెంట్స్ జోడీ

త్వరలో కాంటాక్ట్ లెస్ పేమెంట్ సొల్యూషన్

న్యూఢిల్లీ: రైతులు, చిన్న పరిశ్రమల(ఎంఎస్ఎంఈ) కోసం కస్టమైజ్డ్ పేమెంట్ సొల్యూషన్స్‌ను అందించేందుకు మాస్టర్ కార్డ్‌తో ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ టై అప్ అయ్యింది. తమ కస్టమర్లకు కాంటాక్ట్ లెస్ పేమెంట్స్, క్రెడిట్ ఫెసిలిటీ సర్వీసులను అందించేందుకు ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని ఎయిర్‌టెల్ పేమెంట్స్ పేర్కొంది. బ్యాంక్ సేవలకు నోచుకోని వారిని కూడా డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ వైపు మరల్చడమే లక్ష్యంగా ఈ భాగస్వామ్యం జరిగిందని తెలిపింది. ఈ రెండు కంపెనీలు కలిసి రైతుల కోసం ఒక డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను అందుబాటులోకి తీసుకురానున్నాయి. ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా రైతులు అడ్వాన్స్డ్ ఫార్మింగ్ టెక్నిక్‌లను నేర్చుకోవచ్చు. ఈ ప్లాట్‌ఫామ్ రైతులను, మార్కెట్ ప్లేస్‌లతో కనెక్ట్ చేస్తుంది. అంతేకాకుండా రైతులు తమ పేమెంట్లను డైరెక్ట్‌గా తమ ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా రిసీవ్ చేసుకోవడానికి వీలుంటుంది. రైతులు, చిన్న పరిశ్రమల కోసం క్రెడిట్ ఫెసిలిటీ సొల్యూషన్‌ను తీసుకురానుంది. ప్రస్తుతం ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్‌కి నాలుగు కోట్ల కస్టమర్ల బేస్ ఉంది. దేశం మొత్తం మీద ఈ బ్యాంక్‌కి ఐదు లక్షల బ్యాంకింగ్ పాయింట్లు ఉన్నాయి. ఈ స్మార్ట్ పేమెంట్స్ సొల్యూషన్ల వలన రైతులు, చిన్న పరిశ్రమల మార్కెట్ బేస్ మరింత మెరుగుపడుతుందని మాస్టర్‌కార్డ్, సౌత్ఏసియా డివిజన్ ప్రెసిడెంట్ పోరస్ సింగ్ అన్నారు. కస్టమర్లకు రావాల్సిన పేమెంట్లు వారి బ్యాంక్ అకౌంట్‌లకే వస్తాయని అన్నారు. అప్పులు సులువుగా దొరుకుతాయని, వీరి డబ్బులకు భద్రత ఉంటుందని చెప్పారు. కస్టమర్లకు భిన్నమైన కార్డ్ సొల్యూషన్లను అందించేందుకు ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్, మాస్టర్‌కార్డ్ కలిసి పనిచేస్తున్నాయి. ఎన్ఎఫ్‌సీ(నియర్ ఫీల్డ్ కమ్యూనికేషన్)ల ద్వారా కాంటాక్ట్ లెస్ పేమెంట్స్ చేసుకోవడానికి వీలు కలిపించడం వంటి స్మార్ట్ కార్డ్ సొల్యూషన్లను కస్టమర్లు, మర్చంట్లకు అందించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఎన్ఎఫ్‌సీ పేమెంట్స్‌లో కార్డ్(క్రెడిట్ లేదా డెబిట్ కార్డ్)కు బదులు కస్టమర్లు తమ స్మార్ట్ ఫోన్‌ను ఒక టెర్మినల్ ముందు కదిలిస్తే సరిపోతుంది. ఇప్పటికే అందిస్తున్న బ్యాంకింగ్, పేమెంట్ సొల్యూషన్లకు ఇవి అదనమని ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ సీఈఓ అనుబ్రత బిశ్వాస్ అన్నారు. ఎయిర్‌టెల్ సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్లు ఉన్న కస్టమర్లకు డెబిట్ కార్డ్ సర్వీసులను అందించేందుకు ఈ కంపెనీలు రెండూ గత మూడేళ్ల నుంచి కలిసి పనిచేస్తున్నాయి.



2.75 శాతం వాటా అమ్మిన ఎయిర్‌టెల్

భారతి టెలికం ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు ఎయిర్‌టెల్‌లోని రూ.8,433 కోట్ల విలువైన 2.75 శాతం వాటాను అమ్మింది. సెకండరీ మార్కెట్లో ఈ లావాదేవీ జరిగింది. ఈ నిధులను అప్పులు తీర్చడానికి ఉపయోగిస్తామని కంపెనీ ప్రకటించింది. ఈ డీల్ తరువాత కూడా భారతి గ్రూప్, సింగ్‌టెల్‌కు 56.23 శాతం వాటా ఉంటుంది.

నెక్ గుడ్ల ధరలు (100కు)

	ఫామ్‌గేట్	డజన్‌కు
హైదరాబాద్	₹340	₹48
వరంగల్	₹342	₹48

సెన్సెక్స్ 63 — 30,609

నిఫ్టీ 10 — 9,029

బంగారం ధరలు (1 గ్రాము)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు
హైదరాబాద్	₹4,871	₹4,773
చెన్నై	₹4,510	₹3,750

వెండి ధర (కేజీ)
హైదరాబాద్ ₹48,700